# ప్రజాజ్యోతి ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

ఆదివారం | 22 | జూన్ | 2025 | పేజీలు: 6





6

చాణక్య హైస్కూల్లో యోగా డే వేడుకలు

## అదిలాబాద్ జిల్లాలో ఘనంగా..

# అంతర్జాతీయ యోగా దినోత్సవం



- యోగాసనాలు చేసిన ఎంపీ, ఎమ్మెల్యే
- భారతదేశంలో పుట్టిన యోగా విద్యలు
- ప్రపంచ దేశాలకు వ్యాప్తి చెందాయి

**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 21, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లాలో అంతర్జా తీయ యోగా దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఆయుష్ ఆధ్వర్యములో యోగా దినోత్సవం పురస్కరిం చుకొని ఆదిలాబాద్ జిల్లా కేం ద్రంలో రెవెన్యూ గార్డెన్‌లో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం జరిగింది. ఈ కార్య క్రమంలో

..మిగతా 2లో



*యోగా మన నిత్య జీవితంలో భాగం అవుతూ వ్యాధుల భారిన పడకుండా ఆరోగ్యంగా ఉంటారు. యోగా ఆసనాలు శారీ రకంగా, మానసికంగా, దృఢంగా, అయ్యేట్టు చేస్తుంది. శారీరిక, మానసికంగా ఆరోగ్యంగా ఉండటానికి యోగా ఎంతో అవసరమని, ప్రతి రోజూ అందరూ యోగాసనాలు వేయాలని పలువురు వక్తలు పేర్కొన్నారు.*

## ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ల యోగా డే

**ఖానాపూర్ జూన్ 21 (ప్రజాజ్యోతి ):** ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా నిర్మల్ జిల్లా ఖానాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో సీనియర్ డాక్టర్ స్వర్ణ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం యోగా కార్యక్రమాలు నిర్వహించారు మానసిక ఉల్లాసానికి ఆరోగ్య పరిరక్షణకు యోగా ఆసనాలు ఉపకరిస్తాయని డాక్టర్ స్వర్ణ రెడ్డి అన్నారు. ఈ కార్యక్ర మంలో పలువురు డాక్టర్లు, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## యోగాతో మానసిక శారీరక ప్రశాంతత

- 300 పోలీసు సిబ్బందితో హెడ్ క్వార్టర్స్‌లో యోగ నిర్వహణ
- హెడ్ క్వార్టర్స్ సిబ్బందితో కలిసి యోగ నిర్వహించిన జిల్లా ఎస్పీ
- యువత చెడు వ్యసనాల బారి న పడకుండా వ్యాయామం యోగ నిర్వహిస్తూ సన్మార్గంలో పయనించాలి
- ఈరోజు నుండి యోగాతో జిల్లాలో యాంటీ డ్రగ్ వీక్ ప్రారంభం
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

6



## మంత్రి వివేక్ వెంకటస్వామిని కలిసిన మాజీ ఎమ్మెల్యే ఓదెలు



**మందమర్రి, జూన్ 21 (ప్రజాజ్యోతి) :** హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని మంత్రి వివేక్ వెంకటస్వామి నివాసంలో మంత్రి వివేక్ వెంకటస్వామిని మర్యాదపూర్వకంగా మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు కలిసారు. కార్మిక శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన గడ్డం వివేక్ వెంకటస్వామిని శనివారం మర్యాదపూర్వకంగా కలిసినట్టు నల్లాల ఓదెల కుమారుడు సందీప్ సన్నీ తెలిపారు. తీవ్రమైన అనారోగ్య సమస్యలతో కోలుకున్న మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలను మంత్రి వివేక్ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. భగవంతుడి ఆశీస్సులు ప్రజల దీవెనలతో నల్లాల ఓదెలు త్వరగా కోలుకున్నారని అన్నారు. ప్రజా క్షేత్రంలోకి తిరిగి వచ్చి ప్రజలకు సేవ చేయాలని నల్లాల ఓదెలుకు కాంగ్రెస్ పార్టీ అండదండలు ఎల్లప్పుడూ ఉంటాయని తన పూర్తి సహకారం ఉంటుందని మంత్రి హామీ ఇచ్చారు అని అన్నారు.

## నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు

### ఇందిరమ్మ ఇళ్ల పత్రాలను పంపిణీ చేసిన ఉమ్మడి.అదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్



**కాగజ్ నగర్ రూరల్ , జూన్21 (ప్రజాజ్యోతి):** కొమురం భీం జిల్లా కాగజ్ నగర్ మండలంలోని అందవెల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందించిన ఉమ్మడి.అదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ.దండే విఠల్ ఈ సందర్భంగ వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రతి పేదవాడికి పక్క ఇండ్లు నిర్మించాలన్న సంకల్పంతో ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పంపిణిని పకడ్బందీగా అమలు చేస్తుంది. ప్రతీ నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లను కాంగ్రెస్ ప్రభుత్వం అందజేస్తుందని ఉమ్మడి ఆదిలాబాద్ ఎమ్మెల్సీ దండే విఠల్ అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ ప్రణీత, కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు గజ్జి రామయ్య, అందవెల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు బొగ శ్రీనివాస్, ఎర్ర నరేష్, జక్కుల శ్రీకాంత్, కోడం రాజు, కొండు రవి, గ్రామస్తులు పాల్గొన్నారు.

### మాత్మ జ్యోతిబాపూలే బాలుర పాఠశాల/ కళాశాలలో

## అంతర్జాతీయ యోగా దినోత్సవం



**వాంకిడి, జూన్ 21 (ప్రజాజ్యోతి):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని మహాత్మ జ్యోతిబా పూలే బాలుర పాఠశాల మరియు కళాశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా ప్రిన్సిపల్ బి శ్వేత, ఉపాధ్యాయ సిబ్బంది మరియు విద్యార్థులు యోగ ఆసనాలు వేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రతిరోజు యోగాను దినచర్యలో ఒక భాగంగా చేసుకున్నట్లయితే శారీరక మానసిక ఆరోగ్యం లభిస్తుందన్నారు .

### అదిలాబాద్ జిల్లాలో ఘనంగా..

# అంతర్జాతీయ యోగా దినోత్సవం






**మొదటి పేజీ తరువాయి...**

అదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్‌లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమములో యోగా గురువు తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో యోగాసనాలు చేశారు. ఈ కార్యక్ర మంలో ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్ పాల్గొని మాట్లాడుతూ ప్రపంచ మే అబ్బుర పడే విధంగా నేడు యోగా ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటున్నామని అన్నా రు. భారత దేశంలో పుట్టిన యోగ ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఒక్కరూ సైన్స్‌లో బాగా అభి వృద్ధి చెందాము అన్ని విషయాలు తెలుసు అని ఎన్నో ఏళ్ల నుండి గొప్పలు చెప్పుకుంటు న్న దేశాలు కూడా ఈరోజు భారతదేశ మార్గన్ని ఎంచుకొని యోగాలో పాలు పంచుకుంటున్నాయి అంటే అది భారత దేశ గొప్పతనమే అన్నారు. ఎమ్మెల్యే పాయల్ శంకర్ మా ట్లాడుతూ శారీరిక, మానసికంగా ఆరోగ్యంగా ఉండటానికి యోగా ఎంతో అవసరమని, ప్రతి రోజూ అందరూ యోగాస నాలు వేయాలని అన్నారు.

భారతదేశంలో పుట్టిన యోగా అభ్యసించాలని, దీని ద్వారా ప్రపంచం మొత్తం ఆరోగ్యంగా ఉంటుందని, భారత ప్రధాని న రేంద్రమోడీ నాడు ఐక్యరాజ్య సమితిలో చెప్పిన మాటలకు ప్రపంచ దేశాలు అన్ని కూడా ఒప్పుకున్నాయి అని, యు ఎ న్ ఓ తీర్మానం తో ప్రపంచం మొత్తం యోగా దినోత్సవం జ రుపుకుంటున్నాయని అన్నా రు. యోగా నిత్య జీవితంలో భాగం అవుతూ వ్యాధుల భారిన పడకుండా ఆరోగ్యంగా ఉంటారు అని, యోగా ఆసనాలు శారీ రకంగా, మానసికంగా, దృఢంగా, అయ్యేట్టు చేస్తుంది అని అన్నారు.యోగ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా యోగా పోటీలో గెలుపొందిన వారికి పతకం, ప్రశంసా పత్రాన్ని అందజేశారు. గతంలో ఆరోగ్య పాఠశాలలో భాగంగా అదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా యోగా ఇన్స్టక్టర్లు ప్రభుత్వ పాఠశాలలో విద్యా ర్థుల్లో పరీక్షల సమయములో విద్యార్థులు భయాందోళనలు పోగొట్టి విద్యార్థులో ఆత్మవిశ్వా సాన్ని పెంపొందించేలా చేసిన కార్యక్రమాలకి యోగ శిక్షకులకి ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జెసి శ్యామల దేవి, ఆర్డీఓ వినోద్ కుమార్, డిఎంహెచ్ఓ నరేందర్ రాథోడ్, డి వై ఎస్ ఓ శ్రీనివాస్, ఐసీడీ ఎస్ పీడీ మిల్కా, జిల్లా విద్యా ధికారి శ్రీనివాస్ రెడ్డి, యోగ గు రువు తిరుపతి రెడ్డి, నోడల్ అధికారి చంద్రశేఖర్, డిప్యూటీ నోడల్ అధికారి పి. శ్రీకాంత్, జి ల్లా ప్రోగ్రామింగ్ మేనేజర్ ప్రీత ల్ రాథోడ్, ఆయుష్ మెడికల్ అధికారులు, సిబ్బంది,యోగ శిక్షకులు,తదితరులు పాల్గొ న్నారు.

**వ్యవసాయ కళాశాలలో....**

అంతర్జాతీయ యోగా దినోత్స వాన్ని శనివారం ఆదిలాబాద్ లోని వ్యవసాయ కళాశాలలో ఉదయం 06.00 నుండి 08.30 వరకు విద్యార్థులు, బోధన, బోధనేతర సిబ్బంది చురుకుగా పాల్గొని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమం గురించి, అంతర్జాతీయ యోగా దినో త్సవం యొక్క ప్రాముఖ్యత, రోజువారీ జీవితంలో యోగా యొక్క ప్రయోజనాల గురించి అసోసియేట్ డీన్, డాక్టర్ శ్రీధర్ చౌహాన్ ద్వారా సంక్షిప్త వివర ణ తో కార్యక్రమం ప్రారంభమైంది. యోగలో పోస్ట్ గ్రాడ్యుయేట్ అయిన ఎ. రూప ఈ కార్యక్ర మానికి యోగా బోధకురాలిగా వ్యవహరించారు. ఆమె ఈ రోజు ప్రాముఖ్యత గురించి వివరించారు. యోగాలోని వివిధ ఆసనాల గురించి విద్యార్థుల కు, సిబ్బందికి బోధించారు. దీని తరువాత సూర్యనమస్కా రాలు, ప్రాణాయామం, సరళ మైన ధ్యాన పద్ధతులతో కూడి న వార్మప్ తో ప్రారంభమైన ప్రా క్టికల్ సెషన్ జరిగింది. ఈ కార్య క్రమంలో విద్యార్థులు, బోధన బోధనేతర సిబ్బంది పాల్గొన్నా రు. ఈ కార్యక్రమం ముగింపు లో అసోసియేట్ డీన్ డాక్టర్ శ్రీధర్ చౌహాన్ ఈ సంవత్సరం ఐక్యరాజ్యసమితి ఎంచుకున్న థీమ్ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థులు ఆరో గ్యం, జ్ఞాపకశక్తిని మెరుగు పర చడానికి క్రమం తప్పకుండా సా ధన చేయాలని కోరారు. ఈ కా ర్యక్రమంలో అసోసియేట్ ప్రొఫె సర్ (ఈ ఎన్ టిఓ) డాక్టర్ జి. అనిత, అసిస్టెంట్ ప్రొఫెసర్ (ఎస్ ఎస్ ఏసి) డాక్టర్ ఎం. సు రేష్, ఫిజికల్ డైరెక్టర్ ఎన్. నా గమణి, ప్రతి విద్యార్థి జీవితం లో యోగా యొక్క ప్రాముఖ్య త గురించి మాట్లాడారు. శారీర క, మానసిక దృఢత్వం, అనేక జీవనశైలి వ్యాధుల నిర్వహణ, నిరాశ, ఆరోగ్య సమస్యలను అధిగమించడం వంటి ప్రయో జనాలతో పాటు ఆరోగ్యం శ్రేయస్సు కోసం దాని ప్రాముఖ్య తను నొక్కి చెప్పారు.డాక్టర్ డి. కుమార స్వామి, అసిస్టెంట్ ప్రొఫెసర్ (ఏఈసిఓ ) కృతజ్ఞతలు తెలియజేయడంతో కార్యక్ర మం ముగిసింది.




## పేకాట స్థావరంపై దాడి.. 7 గురి పై కేసు నమోదు : ఎస్సై ప్రశాంత్

**వాంకిడి, జూన్ 21 (ప్రజాజ్యోతి):** వాంకిడి మండలం లక్ష్మీపూర్ గ్రామ శివారులో రహస్యంగా నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై వాంకిడి పోలీసులు దాడులు నిర్వహించారు. వాంకిడి ఎస్సై ప్రశాంత్ కు వచ్చిన సమాచారం మేరకు ఏఎస్సై పోశెట్టి తన పోలీస్ సిబ్బందితో కలసి శనివారం సాయంత్రం లక్ష్మీపూర్ గ్రామ శివారులో నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 7మంది పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి రూ.1,400 నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై ప్రశాంత్ తెలిపారు. 7 గురిపై కేసు నమోదు చేశామన్నారు..అదే విధంగా వాంకిడి మండలంలో ఎక్కడైనా పేకాట ఆడినట్లు తెలిస్తే ఎస్సై 87126 70531 నంబర్ కు కానీ 100 కు కానీ సమాచారం ఇవ్వాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని అన్నారు.



# ముందుకు వచ్చి.. ముళ్ళ పొదలు తొలగించి

కౌటా బి మూలమలుపు వద్ద ప్రమాదకరంగా ముళ్ళ పొదలు
వివేకానంద యూత్ సభ్యుల సంకల్పం
ముందుకు వచ్చి వెన్ను తట్టి ప్రోత్సహించిన ఎస్సై ఎల్ ప్రవీణ్
ముళ్ళ పొదల తొలగింపులో మేము సైతం అన్న బోథ్ పోలీసులు
యువకుల సేవకు అభినందనలు తెలిపిన ఎస్సై ప్రవీణ్
యువకుల శ్రమ పోలీసుల సేవ హర్షనీయం కౌట భి గ్రామ ప్రజలు









**బోథ్, జూన్ 21 (ప్రజా జ్యోతి):** బోథ్ మండలం కౌఠ -బి సమీపంలోనీ మూలమలుపు వద్ద ఉన్న రాం నగర్ వంతెన పక్కన ముళ్ళ పోదాలు ఉండి వచ్చి పోయే వాహన రాకపోకలకు ప్రమాదకరంగా తయార య్యాయి. దీంతో శనివారం కౌట బి వివేకానంద యూత్ సభ్యులు మానవత్వంతో ఆలోచించి వాహన ప్రయాణికులకు ఎటువంటి ఆటంకం ఉండకూడదనే ఉద్దేశంతో ఆ ముళ్ళు పోదాలను తొలగించడానికి సం కల్పించారు. ఈ క్రమంలో విషయం తెలుసుకున్న బోథ్ ఎస్సై ఎల్ ప్రవీణ్ హుటాహుటిన తన సిబ్బందితో అక్కడికి చేరుకొని యువకులను ప్రోత్సహిస్తూ తమ వంతుగా పొదలను తొలగిం చడంలో సహకారాన్ని అందించారు. ముఖ్యంగా ఎస్సై చొరవ చూపి జేసిబిని రప్పించి మిగతా ముళ్ళ పోదాలు అన్నింటి తొలగింపుకు తనవంతుగా ఎంతో కృషి చేశారు. ఈ సందర్భంగా ఎస్సై ప్రవీణ్ మాట్లాడుతూ వివేకానంద యూత్ సభ్యులు చేస్తున్న సేవను కొనియాడారు. అలాగే ప్రతి గ్రామ యువత సేవా కార్యక్రమాలలో ముందుం డాలని కోరారు. అలాగే తమ శాఖ తరపున సాధ్యమై నంత మేరకు సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. అనం తరం వివేకానంద యూత్ సభ్యులు మాట్లాడుతూ సేవ కార్యక్రమాలకు ప్రోత్సహించే ఎస్సై ప్రవీణ్ లాంటి యువ అధికారులు ఉండాటం హర్షనీయమైనా విషయం అని అన్నారు. అంతేకాకుండా కౌట భి గ్రామ ప్రజలు యువకుల శ్రమను పోలీసుల సేవను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి, వివేకానంద యూత్ సభ్యులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమ వీరుడు మునీర్



**మందమర్రి జూన్ 21(ప్రజాజ్యోతి) :** మందమర్రి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం మునీర్ స్మరణ సభను నిర్వహించి సీనియర్ పాత్రికేయులు, మాజీ పాత్రికేయులు, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గాండ్ల సంజీవ్ మాట్లాడుతూ మునీర్ అంటే మందమర్రి మందమర్రి అంటే మునీర్ అని ఆయన నా తొలి గురువు అని అన్నారు. ప్రజల కోసం రాయాలంటే భయపడొద్దని ఆయన నేర్పించారనీ తెలిపారు. అధికారుల ముందు తలవంచని కలం ఆయనది. మునీర్ చూపిన మార్గదర్శకమే నాకు జీవిత పాఠం అని భావోద్వేగంగా చెప్పారు. మునీర్ మందమర్రి ప్రెస్ క్లబ్ స్థాపనకు పునాది వేసి ముఖ్యమైన పాత్ర పోషించారని ప్రెస్ క్లబ్ సభ్యులు గుర్తు చేసుకున్నారు. ఈ క్లబ్‌ను స్థాపించడానికి మునీర్ ఏ ప్రథమ కారణం అని ఆయన లేకపోతే ఈ స్థాయిలో ప్రెస్ క్లబ్ అభివృద్ధి సాధించేది కాదు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ జర్నలిస్టులు హెచ్.రవీందర్, పరంధాంలు, గజ్జల చందర్, బొడ్డు మల్లేష్, ఎండి నజీర్, రహమత్ ఖాన్‌లు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో మునీర్ రాసిన వార్తలు ప్రజల మన్ననలు పొందాయి అని అన్నారు. ప్రజల కోసం ఎలాంటి ఒత్తిడి వచ్చినా ఆయన వెనక్కి తగ్గలేదనీ. ఆయన కలం ప్రజాస్వామ్యానికి రక్షణ కవచంగా నిలిచింది అని కొనియాడారు. మునీర్ మృదువుగా మాట్లాడేవారూ కానీ న్యాయం కోసం గళమెత్తడంలో ఎప్పుడూ రాజీపడలేదు అని గుర్తుచేసుకున్నారు. ప్రజల పక్షాన నిలిచే ధైర్యాన్ని మాకు మునీర్ నేర్పారు అని. ఆయన సేవలు ప్రతి జర్నలిస్టుకు మార్గదర్శకం అని నిస్వార్థంగా ప్రజల కోసం పనిచేయాలంటే మునీర్ చూపిన దారిలో నడవాలి అని భావోద్వేగంగా తెలిపారు. మునీర్ జీవితం ప్రజల కోసం సాగిన సత్యపోరాటంగా నిలిచింది. ఆయన కలం సత్యానికి, ప్రజాస్వామ్యానికి అండగా నిలిచింది. మునీర్ జీవిత మార్గం ప్రతి జర్నలిస్టుకు స్ఫూర్తిగా ఉండాలని పిలుపునిచ్చారు.

# యోగాను నిత్యజీవితంలో భాగం చేసుకోవాలి




**నిర్మల్ జిల్లా ప్రతినిధి , జూన్21 ( ప్రజాజ్యోతి ):** జిల్లా ప్రజలందరూ యోగాను తమ దైనందిన జీవితంలో భాగస్వామ్యం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం పట్టణంలోని దివ్య గార్డెన్ లో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ జూమ్ ద్వారా పాల్గొని మాట్లాడారు. ప్రతి రోజు కనీసం 45 నిమిషాలు యోగా చేయడం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగవుతుందన్నారు. యోగ సాధన ద్వారా అనేక ఆరోగ్య సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని చెప్పారు. కార్యక్రమానికి అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభం చేశారు. అనంతరం యోగా ప్రదర్శనలతోపాటు విద్యార్థుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. శిశుమందిర్ విద్యార్థి రామ్ కుమార్ మ్యాన్ కోడ్ ప్రక్రియ ద్వారా కళ్లకు గంతలు కట్టుకొని వస్తువులను గుర్తించిన విధానం విశేషంగా ప్రశంసలు అందుకుంది. కఠోర సాధనతో ఇలా సాధ్యమవుతుందని యోగా శిక్షకులు తెలిపారు. రామ్ కుమార్‌ను అదనపు కలెక్టర్ శాలువాతో సన్మానించి బహుమతిని అందజేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, భారతదేశం ద్వారా యోగా విశ్వవ్యాప్తమైందని, అంతర్జాతీయ స్థాయిలో యోగా దినోత్సవాన్ని నిర్వహించడం దేశానికి గర్వకారణమన్నారు. యోగ సాధన శాంతిని, స్థిరతను అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఓ జీవరత్నం, డిఈఓ పి. రామారావు, డిఎస్ఓ కిరణ్ కుమార్, డిఎంహెచ్వో రాజేందర్, డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, ఆయుష్ అధికారులు నారాయణ రావు, సంధ్యారాణి, వెంకటేశ్వరులు, శ్రవణ్ కుమార్, పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు, యోగా శిక్షకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేసిన

## మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు



**వాంకిడి, జూన్21 (ప్రజాజ్యోతి):** వాంకిడి మండలంలోని పట్టణ కేంద్రంలోని వాంకిడి, గోయేగం, జాంబుల్ధరి, గ్రామపంచాయతీలోని గ్రామలలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేసి అనంతరం భూమి పూజ చేసిన వాంకిడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుర్నులే నారాయణ ఈ కార్యక్రమంలో వాంకిడి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మండొకర్ అనిల్, బంబర గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు కృష్ణ, సెల వాత్కర్ పెంటు,కాంగ్రెస్ పార్టీ మండల సోషల్ మీడియా కన్వీ నర్ రత్నం తిరుపతి, వెల్గీ,గ్రామ యూత్ కాంగ్రెస్ నాయకుడు సురేష్, గ్రామ పంచాయతీ కార్యదర్శులు శివకుమార్,బిల్ కలెక్టర్ గోవింద్, కారోబా ర్,శంకర్,మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# నూతల కళాశాల భవన నిర్మాణానికి ఎమ్మెల్యేకి వినతి



**ఖానాపూర్, జూన్ 21 (ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ పాత తాలూకా నియోజకవర్గ కేంద్రంలో గల జూనియర్ కళాశాల భవనం శిథిలావస్థకు చేరుకుందని నూతన భవన నిర్మానం చేపట్టాలని స్థానిక ఎమ్మెల్యే బొజ్జు పటేల్ కు శనివారం ఉట్నూర్ క్యాంపు కార్యాలయంలో కళాశాల ప్రిన్సిపల్ పోతరాజు శ్రీదేవి అధ్యాపక బృందం వినతి పత్రం అందజేశారు గత 1969 సంవత్సరంలో నిర్మించిన ఈ భవనం శిథిలం అయిపోయిందని ప్రస్తుతం కనీస అవసరాలు కూడా లేకుండా పోయాయని వివ రించారు 560 మంది విద్యార్థులు ఉన్నారని ప్రస్తుతం కళాశాలలో మరుగుదొడ్లు లేవని వెంటనే మంజూరు చేయించాలని ఎమ్మెల్యే కు సమర్పించిన వినతి పత్రంలో కోరారు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులు చర్యలు గైకొనాలని ఆదేశించారు.

# హనుమాన్ చాలీసా పారాయణం



**బోథ్, జూన్ 21 (ప్రజా జ్యోతి):** సోనాల మండల కేంద్రంలోని రామాలయంలో హిందూ ధర్మ జాగరణ మండలి ఆధ్వర్యంలో ప్రతి శనివారం సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం నిర్వపి ాస్తున్నట్లు మండలి సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హనుమాన్ చాలీసా పటించడం మూలంగా భక్తి భావన ఆధ్యాత్మికత క్రమశిక్షణ నైతిక విలువలు పెంపొందుతా యని తెలిపారు. ముఖ్యంగా సద్గుణాలు అలవడి సహనంతో ముందుకెళ్తారని పేర్కొన్నారు. అలాగే హనుమాన్ చాలిస్‌తో పాటుగా భగవద్గీత శ్లోకాలు కూడా పఠనం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు భక్తులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నట్లు చెప్పారు. గత సంవత్సర కాలంగా అప్రతిహతంగా దిగ్విజయంతో ఆధ్యాత్మిక పఠనం కొనసాగు తున్నట్లుగా తెలియజేశారు.

## దీక్ష కళాశాలలో ఘనంగా యోగా దినోత్సవం

**యోగాతో ఆరోగ్యం మానసిక ప్రశాంతత లభిస్తుంది. ప్రిన్సిపాల్ చెన్నాడి వెంకట్ రెడ్డి**



**నిర్మల్ జిల్లా ప్రతినిధి , జూన్21, ప్రజాజ్యోతి ):** నిర్మల్ జిల్లా కేంద్రంలోని స్థానిక దీక్ష జూనియర్ కళాశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ చెన్నాడి వెంకట్ రెడ్డి మాట్లాడుతు యోగాలో భారత్ విశ్వగురువుగా మారడం మన అదృష్టం అన్నారు. ఈ రోజు రెండు వందలకు పైగా దేశాల్లో యోగా డే ను నిర్వహించడం మన దేశ సంస్కృతి, సాంప్రదాయాల పట్ల పెరుగుతున్న ఆదరణకు నిదర్శనం అని ఆయన తెలిపారు. ప్రస్తుతం క్షణం తీరిక లేని జీవితంలో ప్రతిరోజు ఉదయమే యోగా చేయడం వల్ల ఆరోగ్యం తో పాటు మానసిక ప్రశాంతత లభిస్తుందని వెంకట్ రెడ్డి సూచించారు. ఈ యోగా అభ్యాసం వల్ల ముఖ్యంగా విద్యార్థులలో ఏకాగ్రత పెరుగుతుందని, దానివల్ల ఏదైనా సులభంగా సాదించవచ్చని అందుకే ప్రతి పాఠశాలలో ,కళాశాలలలో విద్యార్థులు యోగాసనాలు చేయాలని ఆయన విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అద్యాపకులు కదం ప్రకాష్ పాటిల్, ఎస్ రాజేశ్వర్ రావ్, శ్రీదర్ , వెంకయ్య, సాయిరాజ్ గౌడ్, శివ క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ సాధన కమిటీ కార్యవర్గం



**ఖానాపూర్ జూన్ 21( ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ పట్టణంలోని విశ్రాంతి భవన్‌లో ఖానాపూర్ మండల అఖిల పక్ష సమావే శం శనివారం జరిపి కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ ఇంటిగ్రేటెడ్ స్కూల్ సాధక కమిటీ కి గౌరవ అధ్యక్షులు సాగి లక్ష్మణ రావు , కన్వీనర్ గానంది రామయ్య , కో-కన్వీనర్‌గా ఆకుల శ్రీనివాస్, బీసీ రాజన్న, కొండాడి గంగరావు, ప్రధాన కార్యదర్శి కాశవేణి ప్రణయ్, కోశాధి కారి ఎనగందుల నారాయణ, ముఖ్య సలహాదారులుగా కొక్కుల ప్రదీప్, పడాల రాజా శేఖర్, గౌరికర్ రాజు, శనిగారపు శ్రవణ్, పుప్పాల ఉపేందర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఇంటిగ్రేటెడ్ స్కూల్ సాధక కమిటీ అధ్వర్యంలో నే ఖానాపూర్‌లో స్కూల్ ఏర్పాటు చేసేవరకు ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తామని తెలిపారు.

## దోమల మందు పిచికారి



**ఖానాపూర్, జూన్ 21 (ప్రజాజ్యోతి ) :** ఖానాపూర్ పట్టణ మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో వర్షాకాల పరిస్థితుల్ని గుర్తించి 12 వార్డులలో దోమల మందు పిచికారి చేయాలని కమిషనర్ ఆదేశాల మేరకు శనివారం ఒకటో వార్డు నుంచి ప్రారంభించామని సిబ్బంది మానాల శంకర్ తెలిపారు 12 వార్డుల్లో విడతలు విడతలుగా దోమల మందు పిచికారి చేసి ప్రజలు దోమకాటుతో అనారోగ్యాల పాలు కాకుండా ముందస్తుగా పిచికారి పరిశుద్ధ సిబ్బందితో చేయిస్తున్నామని జవాన్ శంకర్ తెలిపారు.

# ఫోర్జరీ, చీటింగ్ కేసులో నిందితుడి అరెస్ట్, రిమాండ్

*ఫోర్జరీ, చీటింగ్ కేసులో నింది తుడి అరెస్ట్, రిమాండ్*
*ఫారెస్ట్ భూమి తనదంటూ లేఔ ట్ ప్లాట్లు చేసి విక్రయించిన నిం దితుడు*
*బాధితులను మోసం చేసి, ఎవ రికైనా చెప్పుకోవాలని బెదిరిం పు*
*నాలుగు ప్లాట్ లను 3.30 లక్ష లకు అమ్మిన నిందితులు*
*భార్యాభర్తల పై కేసు నమోదు,*
*వాకులాభరణం ఆదినాథ్ (అరెస్ట్), భార్య రజిని (పరారీ)*
*ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవ న్ రెడ్డి*




**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 21 (ప్రజాజ్యోతి):** ఫోర్జరీ చీటింగ్ కేసులో ఓ నిందితున్ని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు అదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి తెలి పారు. ఫారెస్ట్ భూమి తన దం టూ లేవుట్ ప్లాట్లు చేసి నింది తుడు విక్రయించి బాధితులకు మోసం చేసి ఆపై ఎవరికైనా చె ప్పుకోవాలని బెదిరించారని, నాలుగు ప్లాట్లను 3.30 లక్షల కు విక్రయించాడని ఆయన పే ర్కొన్నారు. అక్రమంగా ప్లాట్లు విక్రయించి మోసం చేసిన బార్య, భర్తల కేసు నమోదు చేసినట్లు చెప్పారు. భర్త స్థానిక బిజెపి నేత వకులాభరణం ఆ దినాథ్ ను అరెస్ట్ చేసి రిమాం డ్ కు తరలించినట్టు తెలిపా రు. ఆయన బార్య రజని పరా రి లో ఉన్నారని ఆమె కోసం గాలిస్తున్నామని అన్నారు.

### వివరాలు ఇలా ఉన్నాయి

బాధితురాలు, ఫిర్యాదుదారు శోభ మురారర్ W/O దివంగత నందకిషోర్ మురార్కర్ గత 19 వ తేదీ న మావల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా, ఫిర్యాదుదారు తెలిపిన వివ రా ల ప్రకారం. వాకులాభరణం ఆదినాథ్, తన భార్య వకులా భరణం రజిని లు 2010 సంవ త్సరంలో ఖానాపూర్ శివారు లో గల ఫారెస్ట్ భూమిని తన పేరుతో ఉందంటూ నమ్మించి ప్లాట్లు చేసి విక్ర యించగా అం దులో నాలుగు ప్లాట్లు నంబర్స్ 57, 58, 59, 60 లను మూడు లక్షల 30 వేలకు బాధితురాలు కొనుగోలు చేసింది. ఈ విష యంపై 2022లో ఫారెస్ట్ అధి కారులు తమ ఆధీనంలోకి తీ సుకున్నారు. అప్పుడు అది ఫారెస్ట్ భూమి అని బాధితు లకు తెలిసింది. ఈ సందర్భం లో బాధితులు తమ డబ్బుల ను తిరిగి ఇవ్వాలని, ఫారెస్ట్ భూమిని తమకు డబ్బులకు అమ్మారని నిందితులను అడ గగా వారు నిర్లక్ష్యంగా సమా ధానం చెబుతూ కోర్టులో చూ సుకోవాలని, మీకు నచ్చిన వా రికి చెప్పుకోమని బెదిరించడంతో, బాధితులకు ఫోర్జరీ, మోసం చేయడం జరిగిందని తెలిపారు. ఈ విషయంపై మా వల పోలీస్ స్టేషన్ లో క్రైమ్ నెంబర్ 289/25 తో కేసు న మోదు కాగా సెక్షన్లు 420, 46 7, 468,471,290, 506 r/w 34 ఐపిసి కింద కేసు నమోదు చేసి విచారణ జరగగా శనివా రం ప్రధాన నిందితుడు వకుళా భరణం ఆధినాద్ ను అరెస్టు చేసి, న్యాయమూర్తి ముందు ఉంచగా 14 రోజుల జ్యూడిషి యల్ రిమాండ్ కు పంపడం జరిగిందని తెలిపారు. భార్య రజిని పోలీసులకు దొరక కుం డా పరారీలో ఉన్నట్లు తెలిపా రు. ఈ విషయంపై రెవెన్యూ అధికారులను ఫారెస్ట్ అధికారు లను విచారణ చేయగా అది ఫారెస్ట్ భూమి అని తేలిందని ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవ న్ రెడ్డి తెలిపారు. భూ అక్రమా ర్కులపై ఉక్కు పాదం మోపి దిశగా ఆదిలాబాద్ జిల్లా పోలీస్ యంత్రాంగం కఠిన చర్యల ను తీసుకుంటుందని, ప్రజల ను మోసం చేస్తూ, పత్రాలను సృష్టిస్తూ ఉన్న వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.

# కల్తీ కల్లు సరుకును మాటేసి పట్టిన అధికారులు

*తయారీ కేంద్రంపై దాడి*
*425 కేజీల క్లోరో హైడ్రైడ్ స్వాధీనం*
*పోలీసుల అదుపులో నిందితులు*



**నిర్మల్ జిల్లా ప్రతినిధి , జూన్ 21 ( ప్రజాజ్యోతి ):** నిర్మల్ జిల్లా జిల్లా కేంద్రానికి ముంబాయి నుండి పెద్ద ఎత్తున కార్బోహైడ్రేట్ ను తరలించి కల్తీకల్లు తయారు చేస్తున్న మూట గుట్టును రట్టు చేశారు. విశ్వసనీయ సమాచారం అందుకున్న ఎక్సైజ్ శాఖ నిర్మల్ మండలంలోని చిట్యాల వ్యవసాయ క్షేత్రంలో కల్తీకల్లు సరుకు దిగుమతి అయిందని తెలుసుకొని శనివారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీలో 425 కిలోల కార్బోహైడ్రేటు ను స్వాధీనం చేసుకున్నారు 10 లక్షల విలువ చేసే ఆల్ఫాజూలం ఇతర సరుకును గుర్తించారు. ఈ వ్యవసాయ క్షేత్రంలో కల్తీకల్లు వినియోగానికి అవసరమైన ముడి సరుకులు తయారు చేస్తున్నట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపారు. ఈ కల్తీ కల్లు తయారీలో ప్రధాన నిందితులైన బుర్ర రమేష్ గౌడ్ రామా గౌడ్ లను అదుపులోకి తీసుకున్నారు ముంబై నుండి నిర్మల్ కు ఈ క్లోరో ద్రవపదార్థాన్ని దిగుమతి చేసుకొని పెద్ద ఎత్తున కల్తీకల్లు విక్రయానికి ఈ వ్యవసాయ క్షేత్రం ఎన్నుకున్నట్లు ప్రధాన నిందుతులు తెలిపినట్లు అధికారులు వివరించారు. నిందితుల నుండి రెండు కార్లను 17 బ్యాగులను ఐదు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్టిఎఫ్ బిటిఎమ్ లీడర్ ప్రదీప్ రావు తెలిపారు ఈ దాడిలో రూపేష్ రమేష్ బాలరాజు నితిన్ కౌశిక్ లతోపాటు నిర్మల్ సీఐ రంగస్వామిలు పాల్గొన్నారు.



## సిఎంఆర్ చెక్కు పంపిణీ



**ఖానాపూర్ జూన్ 21 (ప్రజాజ్యోతి):** ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఆదేశాల మేరకు ఖానాపూర్ పట్టణంలోని 1వార్డు గాంధీనగర్ కాలనీకి చెందిన దీపిక కి సీఎం సహాయనిధి చెక్కును 38వెలది ఖానాపూర్ పట్టణ మున్సిపల్ తాజా మాజీ వైస్ చైర్మన్ కావలి సంతోష్ బాధితురాలు ఇంటికి వెల్లి అందజెశారు.

## యోగా దినోత్సవ వేడుకలు



**సోనాల, జూన్ 21 (ప్రజాజ్యోతి):** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని సోనాల మండలంలోని వివిధ విద్యాసంస్థలు, ఆరోగ్య కేంద్రాల్లో యోగా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఊరి గ్రామప్రజలు పాల్గొన్నారు. యోగా యొక్క ప్రాధాన్యతను వివరించడానికి యోగ ఇన్స్ట్రక్టర్ మునిగేలా యోగితా, మాట్లాడుతు "యోగా అనేది కేవలం శారీరక వ్యాయామం కాదు, మనస్సు, శరీరం, ఆత్మ మధ్య సమతౌల్యాన్ని సాధించే సాధన" అని తెలిపారు. ప్రతి ఏటా జూన్ 21న యోగా దినోత్సవాన్ని ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటున్న నేపథ్యంలో, భారతదేశం నుండి వెలసిన ఈ ప్రాచీన విద్యా విధానాన్ని ప్రోత్సహించడం అందరి బాధ్యత అన్నారు. ముఖ్యంగా పిల్లల్లో యోగా అలవాటు పెంచడం ద్వారా మానసిక శాంతి, ఏకాగ్రత పెరుగుతుందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, గ్రామప్రజలు, ఉపాద్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

# అమర వీరుల స్తూపాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతాం



### రాష్ట్ర ప్రభుత్వం కోటి రూపాయల నిధులు మంజూరు

### ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్

**ఖానాపూర్, జూన్ 21( ప్రజాజ్యోతి ) :** ఖానాపూర్ నియోజకవర్గంలో గల ఇంద్రవెల్లి అమర వీరుల స్తూపాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం కోటి రూపాయలను మంజూరు చేసిందని, దాదాపు పనులను తుది దశకు చేరుకున్నాయని, త్వరలో స్మృతి వనాన్ని ప్రారంభిస్తామని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. శనివారం ఇంద్రవెల్లి మండల కేంద్రంలోని అమర వీరుల స్తూపానికి నివాళులర్పించారు.అనంతరం హార్టికల్చర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు.స్తూపం వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. నాడు తెలంగాణ పీసీసీ చీఫ్ హోదాలో ఉన్న నేటి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం అమర వీరుల స్తూపాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తోందని పేర్కొన్నారు.అమర వీరుల కుటుంబాలను ఇప్పటికీ ఇంటి స్థలాల పత్రాలు అందించామని తెలిపారు.అమర వీరుల స్తూపాన్ని మరింత అభివృద్ధి పరిచేందుకు సీఎం రేవంత్ రెడ్డి తో మాట్లాడతానన్నారు.ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ అధికారులు, రగల్ జెండా కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం మరింత వేగంగా పూర్తిచేయాలి





### అదనపు కలెక్టర్ కీలక ఆదేశాలు

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, జూన్ 21 ( ప్రజాజ్యోతి):** జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం మరింత వేగంగా పూర్తయ్యేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ ఆదేశించారు. శనివారం రాష్ట్ర గృహ నిర్మాణ మేనేజింగ్ డైరెక్టర్ వి.పి. గౌతమ్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ అనంతరం ఆయన కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో అధికారులు, సిబ్బందితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ రెండో దశ ఇండ్లకు సంబంధించిన మార్కింగ్, గ్రౌండింగ్ పనులను ప్రతిరోజూ పర్యవేక్షిస్తూ త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు.

ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరైన స్థలాల్లో నిర్మాణం ప్రారంభించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలనీ, పనులపై అధికారులు స్పష్టతతో వ్యవహరించాలని సూచించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన (అర్బన్) లబ్ధిదారుల ఓటిపి వెరిఫికేషన్ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని, ఇందుకోసం వార్డు స్థాయి అధికారులకు నియోజకవర్గాల వారీగా శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. పట్టణాల్లో నిర్మాణ పనుల ప్రగతిపై అధికారులందరూ నివేదికలు సమర్పించాలని తెలిపారు. ఈ సమావేశంలో హౌసింగ్ పీడీ రాజేశ్వర్, గృహ నిర్మాణ, మున్సిపల్ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాల్లో సౌకర్యాలు

# మరింత మెరుగ్గా ఉండేలా చర్యలు తీసుకోవాలి

### అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్



**నిర్మల్ జిల్లా ప్రతినిది , జూన్21 ( ప్రజాజ్యోతి ) :** జిల్లాలోని అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో సౌకర్యాలు మరింత మెరుగ్గా ఉండేలా చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆయన అంగన్వాడీలలో వసతుల కల్పనకు సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, అంగన్వాడీలు చిన్నారుల కోసం ప్రాథమిక విద్య కేంద్రాలుగా పనిచేస్తున్నందున, విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో అభివృద్ధి చెందేలా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ప్రతి అంగన్వాడీలో ఆకర్షణీయమైన పెయింటింగ్స్, ఆటబొమ్మలు ఏర్పాటు చేసి పిల్లలకు అనుకూలమైన వాతావరణం కల్పించాలని చెప్పారు. నాణ్యమైన, రుచికరమైన ఆహారం క్రమం తప్పకుండా అందించాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచుతూ పరిశుద్ధ్యాన్ని పాటించాలని సూచించారు. పచ్చదనం పెంపొందిం చేందుకు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. వర్షాకాలంలో చిన్నారులకు ఇబ్బందులు లేకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో సిడిపిఓలు నాగమణి, నాగలక్ష్మి, సరిత, సమన్వ యకర్త నిరంజన్ రెడ్డి, మండలాల పర్యవేక్షకులు, అధికారులు, సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

# ఖానాపూర్ వాసవి క్లబ్ వనిత క్లబ్‌ల ఆధ్వర్యంలో

# యోగా దినోత్సవ వేడుకలు



**ఖానాపూర్, జూన్ 21( ప్రజాజ్యోతి ) :** ఖానాపూర్ వాసవి వనిత క్లబ్‌ల ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శ్రీ వాసవి మాత దేవాలయంలో శనివారం జరిగింది ఈ కార్యక్రమంలో భాధనకుర్తికి చెందిన నువ్వుల రాజేందర్ యోగా మాస్టర్‌ను సత్కరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నువ్వుల రాజేందర్ యోగా అనేది శారీరక మానసిక ఆధ్యాత్మిక శ్రేయస్సు కోసం రూపొంది ంచబడిన ఒక పురాతన అభ్యాసం అని ఇది శ్వాస నియంత్రణ ధ్యానం ప్రత్యేక ఆసనములు వంటివని అన్నారు. ఇది మానసిక శారీరక ఆరోగ్యానికి చాలా అవసరమని వివరించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ డిప్యూటీ గవర్నర్ మహాజన్ జితేందర్ వాసవి క్లబ్ ప్రెసిడెంట్ చిటికెశి రవీందర్ సెక్రటరీ చిటికెశి సతీష్ కుమార్, ట్రెజరర్ కూరగాయల సతీష్ కుమార్ వనిత క్లబ్ ప్రెసిడెంట్ కట్కం స్వరూప రాణి, సెక్రటరీ నీలి శ్రీలత కోశాధికారి మార రమ మహిళా సంఘం అధ్యక్షురాలు గోలి పద్మజ, బుస జ్యోతి, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా పని చేయాలి

### ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్



**ఖానాపూర్, జూన్ 21 (ప్రజాజ్యోతి):** ఖానాపూర్ నియోజకవర్గంలో స్థానిక సంస్థల ఎన్నికల్లోగెలిపే లక్ష్యంగా పని చేయాలని శనివారం ఇంద్రవెల్లి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆఫీసులో ముఖ్య కార్యకర్తలతో సమావేశమై దిశ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్య కర్తలంతా నిత్యం ప్రజల్లో ఉండాలని సూచించారు. ప్రజల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గడప గడపకు తీసుకెళ్ళాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,రైతులకు రైతు భరోసా, 10 లక్షల ఆరోగ్య భీమా, పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, నూతన రేషన్ కార్డులు,గ్రామాల్లో చేస్తున్న అభివృద్ధి పనుల గురించి ప్రజలను వివరించాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరేలా కార్యకర్తలు క్షేత్ర స్థాయిలో పని చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



నిర్మల్ జిల్లాలో యోగా డే దృశ్యం

# యోగా వల్ల మానసిక శారీరక ప్రశాంతత

**300 పోలీసు సిబ్బందితో హెడ్ క్వార్టర్స్ లో యోగ నిర్వహణ**
**యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా ఎస్పీ**
**హెడ్ క్వార్టర్స్ సిబ్బందితో కలిసి యోగ నిర్వహించిన జిల్లా ఎస్పీ**
**యువత చెడు వ్యసనాల బారి న పడకుండా వ్యాయామం యోగ నిర్వహిస్తూ సన్మార్గంలో పయనించాలి**
**ఈరోజు నుండి యోగాతో జిల్లా లో యాంటీ డ్రగ్ వీక్ ప్రారంభం**
**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**



**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 21, (ప్రజాజ్యోతి):** ప్రపంచ యోగా దినోత్సవ సందర్భంగా శనివారం పోలీసు హె డ్ క్వార్టర్స్ లో నిర్వహించిన యోగ కార్యక్రమంలో జిల్లా ఎ స్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ పాల్గొని సిబ్బందితో కలిసి యో గ నిర్వహించారు. పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు దాదాపు 300 మంది పోలీసు సిబ్బంది సా మూహికంగా యోగ లో పాల్గొ ని యోగా దినోత్సవ వేడుకల ను ఘనంగా నిర్వహించారు. భారతదేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతూ, యోగ అ నే అద్భుతమైన శక్తిని కలిగి ఉందని, యోగాను ప్రపంచాని కి పరిచయం చేసింది భారత దే శమే అని గుర్తు చేశారు. యు వత చెడు మార్గాల వైపు పయ నించకుండా వారి యవ్వన వ యస్సులో సన్మార్గంలో పయని స్తూ యోగా క్రీడలు వాటిలో ఉ పయోగించుకొని ఉన్నత స్థానా లకు ఎదగాలని తెలిపారు. అ దేవిధంగా శనివారం నుండి జిల్లాలో మాదకద్రవ్యాల నిరో ధక వారోత్సవాలను నిర్వహిం చనున్నట్లు ప్రజలు యువత పెద్ద ఎత్తున పాల్గొని యాంటీ డ్రగ్ వీక్ ను విజయవంతం చే యాలని పిలుపునిచ్చారు. యోగా వల్ల మానసిక శారీరక ప్రశాంతత లభిస్తుందని, సిబ్బం ది అందరికీ 11 అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్ష లు తెలియజేశారు. సిబ్బంది తో మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాల బారిన పడ కుండా సరైన అవగాహన క ల్పించాలని తెలిపారు. మాద కద్రవ్యాల వల్ల కుటుంబాలు నాశనం అవుతాయని తెలిపా రు. ప్రజలు యువత మాదక ద్రవ్యాల బారిన పడిన యెడల డి అడిక్షన్ సెంటర్ లేదా డవ్ సెంటర్, రిమ్స్ లో ప్రత్యేక వా ర్డును ఏర్పాటు చేసి డాక్టర్లచే పర్యవేక్షించబడుతుందని, మాదక ద్రవ్యాల కు బానిసైన వారిని ఈ వైద్యం అందజేసి బాగు చేయవచ్చుని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీలు పోతారం శ్రీనివాస్, ఎల్ జీవన్ రెడ్డి, సిహెచ్ నాగేందర్, ఇన్స్పెక్టర్లు,రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు, రిజర్వ్ సిబ్బంది, యోగ అధ్యాపకులు పోలీసు ఏఎస్ఐ రమేష్, మరియు కానిస్టేబుల్ రాజు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వనమహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించాలి

## అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్



**నిర్మల్ జిల్లా ప్రతినిధి , జూన్ 21 (ప్రజాజ్యోతి ):** జిల్లాలో వనమహొత్సవాన్ని విజయవంతంగా నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో వనమహొత్సవం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, కాలానుగుణ వ్యాధుల నివారణ తదితర అంశాలపై ఆయన సంబంధిత అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో వివిధ శాఖలకు సంబంధించి లక్ష్యం మేరకు మొక్కలు నాటేలా వెంటనే ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. గ్రామాల్లో ప్రత్యేకంగా స్థలాలను ఎంపిక చేసి, గుంతలు తవ్వించి సోమవారం లోగా మొక్కలు నాటేందుకు సిద్ధం చేయాలని, ప్రతి ఇంటికి ఆరు మొక్కల చొప్పున అందించాలని సూచించారు. ఎక్సైజ్ శాఖతో సమన్వయంగా ఈత మొక్కలు నాటాలని, నాశముక్త భారత్ కార్యక్రమంలో భాగంగా జూన్ 23న విస్తృతంగా మొక్కలు నాటాలని అధికారులకు సూచించారు.

జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతంగా కొనసాగుతుందని, రెండో దశలో 25 శాతం ఇండ్లకు మార్కౌట్ పూర్తయ్యిందన్నారు. మార్కౌట్ పూర్తైన వెంటనే పనులు ప్రారంభించాలని ఆదేశించారు. మండలాల వారీగా మార్కింగ్ వివరాలను సమీక్షించారు. వానాకాలం నేపథ్యంలో పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో జ్వరాలు, డెంగ్యూ వంటి వ్యాధుల వ్యాప్తి నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని కొనసాగించాలని, ఫాగింగ్, లార్వా నిర్మూలన చర్యలతో పాటు ఆసుపత్రుల్లో సరిపడా మందులు, కిట్లను అందుబాటులో ఉంచాలన్నారు. గతంలో ఎక్కువ కేసులు నమోదైన ప్రాంతాల్లో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో డీపీఓ శ్రీనివాస్, డీఎంహెచ్ఓ రాజేందర్, ఇన్‌చార్జ్ డీఆర్డీవో నాగవర్ధన్, సంక్షేమ శాఖల అధికారులు రాజేశ్వర్ గౌడ్, శ్రీనివాస్, మోహన్ సింగ్, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 1,68238 మంది రైతులకు రూ.342.3 కోట్లు కేటాయింపు

## జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 21, (ప్రజాజ్యోతి):** రైతు భరోసా పథకం లో భా గంగా జిల్లాలోని 1,68238 రై తులకి గాను 342.3 కోట్లు ని ధులు కేటాయించడం జరిగిం దని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తె లిపారు. శనివారం వరకు 1,4 8, 342 మంది రైతులకి గాను 263.93కోట్లు రైతుల ఖాతాల లో జమ చేయటం జరిగిందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలి పారు.

# టిఫిన్ బాక్సులు పంపిణీ చేసిన

## వాసవి బంధం గ్లోబల్ ఫౌండేషన్



**ఖానాపూర్, జూన్ 21 (ప్రజాజ్యోతి ) :** వాసవి బంధం గ్లోబల్ ఫౌండేషన్ తరపున బర్కత్పుర అంగన్వాడి కేంద్రంలో వాసవి బంధం గ్లోబల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పిల్లలకు స్నాక్స్ ప్లేట్స్ టిఫిన్ బాక్సులు శనివారం ఖానాపూర్ డివిజన్ అధ్యక్షులు గోలి పద్మజ సభ్యులు అక్షింతల భార్గవి పంపిణీ చేయడం జరిగింది ఇందులో అంగన్వాడి టీచర్ వంగ వరలక్ష్మి పుష్పలత తల్లులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ చెక్కు పంపిణీ

**ఖానాపూర్, జూన్ 21(ప్రజాజ్యోతి):** ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఆదేశాల మేరకు ఖానాపూర్ పట్టణంలోని రెండవ వార్డు శివాజీ నగర్ కాలనీకి చెందిన పోత గంటి కృష్ణ కి సీఎం సహాయనిధి చెక్కును 60వేలు రూపాయల చెక్కు శనివారం పంపిణీ చేశారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఖానాపూర్ తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం పట్టణ అధ్యక్షులు నిమ్మల రమేష్ ఈ కార్యక్రమంలో 6వ వార్డునాయకులు అమానుల్లా ఖాన్ మైనార్టీ పట్టణ అధ్యక్షులు షౌకత్ పాషా 2వ వార్డు ఇన్చార్జి సభ్యులు శ్రీపాద శేషాద్రి తదితరులు పాల్గొన్నారు.



# చాణక్య హైస్కూల్లో ఘనంగా యోగా డే వేడుకలు



**నిర్మల్ జిల్లా ప్రతినిధి , జూన్21 ( ప్రజాజ్యోతి ):** నిర్మల్ జిల్లా కేంద్రంలోని స్థానిక చాణక్య హైస్కూల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాఠశాల డైరెక్టర్ సి.హెచ్ వెంకట్ రెడ్డి పాల్గొన్నారని పాఠశాల ప్రదానోపాధ్యాయులు ఆసూరి హరీష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ యోగా సాధనవల్ల అనేక ప్రయోజనాలు ఉంటాయని ఆధ్యాత్మిక స్థానంలో మన మన మనసు శరీరాన్ని అదుపులో ఉంచుకోవడానికి యోగా మంచి సాధనమని తెలిపారు యోగాలో వివిధ ఆసనాల వల్ల మనకు ఎంతో మేలు కలుగుతుందని ఆయన అన్నారు. అంతేకాకుండా యోగ వల్ల మానసిక ప్రశాంతత కూడా లభిస్తుందని సూచించారు విద్యార్థులకు ఏకాగ్రతతో పాటు జ్ఞాపకశక్తి పెంపొందుతుందని అది ఈనాటి చిన్నారులకు ఉపయోగత్మకంగా ఉంటుందని అన్నారు .పూర్వం మన మహర్షులు ఈ యోగా వల్లనే ఎన్నో విజయాలు సాధించారని ఆయన తెలిపారు.అలాగే పాఠశాల ప్రదానోపాధ్యాయులు ఆసూరి హరీష్ కుమార్ మాట్లాడుతూ అందరికీ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ ఈ యోగా సాదన వల్ల ఆరోగ్యం కలుగుతుందని విద్యార్థులు ప్రతిరోజూ వివిధ ఆసనాలు వేయాలని అన్నారు. విద్యార్థులకు ప్రాణాయామం ,ద్యానం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ తిరుపతి ప్రమోద్ రావు ,సీహెచ్ వెంకట్ రెడ్డి ,ఉపాద్యాయ బృందం ,విద్యార్థులు పాల్గొన్నారు.

